# కొలువుతీరిన కొత్తగూడెం కార్పోరేషన్ పాలక మండలి

- మేయర్ గా మూడ్ గణేష్.
- డిప్యూటీ మేయర్గా లలిత కుమారి.
- చెరో రెండున్నరేళ్ల పాలన.
- బిఆర్ఎస్ కార్పోరేటర్లు గైర్హాజర్.
- సందడిగా మారిన ప్రాంగణం.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 16 / అక్షరం న్యూస్ – : కొత్తగూడెం కార్పోరేషన్ తొలి పాలకవర్గం కొలువుతీరింది. సుజాతనగర్ 20వ డివిజన్ నుండి సిపిఐ పార్టీ తరుపున గెలిచిన మేయర్ గా మూడ్ గణేష్ , కాంగ్రెస్ పార్టీ తరుపున పాల్వంచ 8వ డివిజన్ నుండి గెలిచిన సిరిపురపు లలితకుమారి డిప్యూటీ మేయర్ గా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. తొలూత ఆయా డివిజన్ల నుండి గెలుపొందిన వారితో కార్పోరేటర్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక జరిగింది. సిపిఐ కార్పోరేటర్ అడుసుమిల్లి సాయిబాబా మేయర్గా మూడ్ గణేష్ను ప్రతిపాదించగా స్వతంత్ర కార్పోరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ బలపరిచారు. డిప్యూటీ మేటర్గా సిరిపుర వులలిత కుమారిని కనుకుంట్ల శ్రీనివాస్ ప్రతిపాదించగా బోయిన విజయ్ కుమార్ బలపరిచారు. దీంతో మూడు రోజుల ఉత్కంఠత తో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**చెరో రెండున్నరేళ్ల పాటు :**

అభ్యర్థుల నామినేషన్ల నాటి నుండి ఎన్నికల ఫలితాలు వెలువడి, పదవులు చేపట్టేంత వరకు తీవ్ర ఉత్కంఠవాతావరణం కార్పోరేషన్ వ్యాప్తంగా నెలకొంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు సీట్లు సమానంగా రాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుందో అనే టెన్షన్ నెలకొంది. కాగా సిపిఐ, కాంగ్రెస్ల అగ్రనాయకత్వం చర్చోపచర్చల అనంతరం ఐదేళ్ల పాలనను చెరో రెండున్నరేళ్ల పాటు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలి రెండున్నరేళ్లు సిపిఐ కు చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్ గా పదవులు చేపట్టారు. మరో రెండున్నరేళ్లు మేయర్గా కాంగ్రెస్, డిప్యూటీ మేయర్ పదవిని సిపిఐ చేపట్టనుంది. దీంతో కొత్తగూడెం తొలి కార్పోరేషన్ పాలక మండలి కొలువుతీరింది. ఇందిలా ఉండగా బిఆర్ఎన్ నుండి గెలిచిన ఎనిమిది మంది కార్పోరేటర్లు గైర్హాజరయ్యారు. కాగా వీరు మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**సమిష్టిగా :** ఇరు పార్టీల అగ్రనాకత్వం ఒప్పందం ప్రకారం సమిష్టిగా కలిసి ముందుకు సాగేందుకు నిర్ణయించుకున్నారు. ఇందుం కోసం ప్రమాణస్వీకారానికి ముందుగా ఓ హోటల్లో ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎయిఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పల్లా వెంకటరెడ్డి, భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాలు కార్పోరేటర్లతో ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జరిగిన ఒప్పందాన్ని వారికి వివరించి అదినాయకత్వం మాటే శిరోధార్యమని చెప్పి మేయర్, డిప్యూటీ మేయర్ పేర్లను ప్రకటించారు. అనంతరం ర్యాలీగా కార్పోరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో దారి పోడవునా సందడి వాతావరణం నెలకొంది. ర్యాలీలో అగ్రభాగాన కూనంనేని నిలవడంతో పెద్ద ఎత్తున అభివాదాలు, నినాదాలు మిన్నంటాయి.

**సందడి నందడి :** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కార్పోరేషన్ కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్ల బంధువులు, స్నేహితులు, అభిమానులు, సన్నిహితులతో ఆ ప్రాంగణం-జనసంద్రమైంది. ప్రామాణ స్వీకారం అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు బయటకు రాగా పెద్దపెట్టున నినానాదలు చేశారు. వారిని కులుసుకుని అభినందనలు తెలిపేందుకు ఎగబడ్డారు.



















Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609